డోర్నకల్: 13వ వార్డులో ప్రచారం చేస్తున్న వీరన్న

కేసీఆర్‌తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి

మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, నవంబర్ 26: సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌తోనే మున్సిపాలిటీలో సమగ్రాభివృద్ధి జరిగిందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. ఆదివారం 13వ వార్డులో ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ అనేక నిధులు కేటాయించారని, పట్టణంలో సంక్షేమ పథకాలు పొందని ఇళ్లు లేదనారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ పోటు జనార్దన్, నాయకులు పచ్చిపాల రాంబాబు, లింగ స్వామి, ఖాదర్ పాల్గొన్నారు.

కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయం : రామ్మోహన్‌రెడ్డి

బీఆర్ఎస్, కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని పార్టీ సీనియర్ నాయకుడు కొండపల్లి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మన్నెగూడెంలో మ్యానిఫెస్టోను గడప గడపకూ వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్ వంటి పథకాలను అందిస్తున్నట్లు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పొడిశెట్టి కమలా రామనాథం, పీఏసీఎస్ చైర్మన్ కొండపల్లి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ కొండపల్లి విజయ్‌పాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ పుట్ట వీరబాబు, నాయకులు జటంగి హైమావతి, పొడిశెట్టి రామనాథం, రామ్మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా బొడ్రాయి తండాలో శనివారం 500 మంది కార్యకర్తలతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. సర్పంచ్ తేజావత్ గమ్మిరాజు, ఉప సర్పంచ్ తేజావత్ భాస్కర్, నాయకులు తేజావత్ రాజునాయక్, భాషా, వెంకన్న, జమ్లా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతు బతుకు ఆగమే..

నర్సింహులపేట, నవంబర్ 26: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కటిక చీకట్లేనని, రైతులకు బతుకులు అగమవుతాయని, బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి మరింత ముందుకు పోతుందని పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామాలు, తండాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. సీఎం కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో రైతులకు ఎరువులు, విత్తనాలు, కరెంట్ ఇవ్వని ప్రభుత్వాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. సమైక్య పాలనలో ఏ ప్రభుత్వం వ్యవసాయాన్ని, రైతులను పట్టించుకోలేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్, రైతుబంధు ఇచ్చి రైతులకు అండగా నిలిచిందన్నారు. 24 గంటల కరెంట్ కావాలా? మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ కావాలా? ప్రజలే ఆలోచించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ వ్యవస్థను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, కాల్సానీ దామోదర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మధురెడ్డి, వెంకన్న, రమేశ్‌రెడ్డి, శ్రీశైలం, వేదయ్య, రవి, వెంకట్‌రెడ్డి, హోలి, లింగ్యానాయక్, జవహర్, రజితారెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, జగదీశ్వర్, యాకన్న ఉన్నారు.

'రెడ్యా'ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పిచ్చిరెడ్డి

కురవి, నవంబర్ 26: నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, రెడ్యానాయక్‌ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. పట్టణాలకు పరిమితమైన పారిశుధ్య పనులను, పల్లెప్రగతితో గ్రామాలకు పరిచయం చేసిన మహనీయుడు సీఎం కేసీఆర్ అన్నారు. సాగునీటి సమస్య తొలగిపోయిందని, మిషన్ భగరీథతో తాగునీటి కష్టాలు దూరమయ్యాయన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా గుండ్రాతిమడుగు(విలేజ్)లోని ఆంజనేయస్వామి ఆలయంలో రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలువాలని జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్లు గల్లంతే..

- శరవేగంగా మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి
- ఎడ్యుకేషనల్ హబ్‌గా పట్టణం
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, నవంబర్ 26 : కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్లు గల్లంతేనని డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు కాలనీ వాసులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యా మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఐటీ పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ తోడ్పాటుతో మరిపెడ మున్సిపల్ కేంద్రం శరవేగిరమైన ప్రగతి సాధిస్తుందన్నారు. మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న మరిపెడను సీఎం కేసీఆర్‌ను ఒప్పించి పురపాలిక కేంద్రంగా ఏర్పాటు చేయించినట్లు పేర్కొన్నారు. తొలుత రూ.20 కోట్లు మంజూరు చేయగా, జిల్లా కేంద్రానికి వచ్చిన సీఎం కేసీఆర్ రూ.25 కోట్లు మంజూరు చేశారన్నారు. మూడు జిల్లాల ముఖ్యకూడలిలో ఉన్న మరిపెడ పట్టణ కేంద్రం సూర్యాపేట- మహబూబాబాద్, ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారులు నిత్యం రద్దీ నెలకొంటుందన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా పట్టణ కేంద్రంలో రూ.36 కోట్ల వ్యయంతో వంద పడుకల దవాఖాన నిర్మాణ పనులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న తన చిరకాలం కోరిక నేరవేరిందన్నారు. నియోజకవర్గంలో గిరిజన, అణగారిన వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు మెరుగైన బోధన కల్పించడం కోసం సోషల్ వెల్ఫేర్ గురుకులం, టీఎస్ మోడల్ స్కూల్, బీసీ గురుకులం, ఎస్టీ గురుకులం పాఠశాలలు నెలకొల్పి మరిపెడను ఎడ్యూకేషనల్ హాబ్‌గా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. రూ.33.47లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.కోటి 50లక్షలతో మెరుగైన అంతర్గత రోడ్లు, సైడ్ డ్రేనేజీల నిర్మాణం, రూ. 2 కోట్లతో అత్యాధునికమైన సెంట్రల్ లైటింగ్, రూ. కోటీ వ్యయంతో 9 పట్టణ పకృతి వనాలు, మున్సిపల్ పార్కు, వ్యాయామ శాల, రూ.45 లక్షలతో పట్టణ ప్రగతి పనులు, రూ. కోటితో వైకుంట ధామం, రూ.3 కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం అడిటోరియం నిర్మాణం, రూ.3 కోట్లతో సమీకృత వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టి సుస్థిరమైన ప్రగతి పనులు చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు రూ.100 కోట్ల మేరకు వివిధ అభివృద్ధి పనులకు ఇటీవల బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో పట్టణ కేంద్రాల్లో సుస్థిరమైన ప్రగతి చోటు చేసుకుటుందన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

విపక్షపార్టీలకు తెలంగాణలోనే స్థానం లేదు..

వ్యవసాయరంగానికి పునర్జీవం పోసి కర్షకులకు అన్నితానై సుభిక్షమైన పాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్ సుభిక్షమైన పాలనలో పల్లెలు పాడిపంటలతో తూలతు గుతున్నట్లు ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్పష్టం చేశారు. మెరుగైన కరెంట్ సరఫరతో వ్యవసాయ రంగం, వ్యాపార, వాణిజ్య రంగాల్లో విప్లవం ఏర్పడిందన్నారు. కులవృత్తిదారులు మహిళా సంక్షేమం లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రగతి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సుదీర్ఘకాలం పాలించిన జాతీయ రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పాలకులు చేయలేని ప్రగతిని సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లకాలంలో చేసి చూపించినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కరువుసీమగా ఉన్న తెలంగాణ సీఎం కేసీఆర్ సారథ్యంలో దేశానికి అన్నపెట్టె అన్నపూర్ణగా మారిందన్నారు. పదుల సంఖ్యలో ముఖ్యమంత్రులు కలిగిన కాంగ్రెస్ పార్టీ కూర్చీల కోట్లతోనే కాలం సరిపోతుందని ప్రజా సంక్షేమం గాలికి వదిలేస్తారన్నారు. ఢిల్లీ గులాంల పాలన మనకు అవసరం లేదన్నారు. తన నలభై ఏండ్ల రాజకీయ జీవితంలో చరిష్మా కలిగిన ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. జాతీయ రాజకీయాలను సైతం కేసీఆర్ ప్రభావితం చేయనున్నారని పేర్కొన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. ఓటరు దేవుళ్లు మున్సిపల్ కేంద్రంలో నిర్వహిచనున్న ప్రగతిని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూరుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు పానుగోత సూజాత వెంకన్న, ఉప్పల నాగేశ్వరరావు, పానుగోతు రాంలాల్, మాచర్ల ప్రవంతి భద్రయ్య, రేఖ లలిత వెంకటేశ్వర్లు, విసారపు ప్రగతి, లింగమూర్తి, కిషన్‌నాయక్, హఫీరాం, జాటోతు బాలాజీ, లునావత్ వెంకన్న పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- కాంగ్రెస్ నుంచి 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక

కేసముద్రం, నవంబర్ 26 : పేద సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలోని బిచ్చానాయక్ తండాకు చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు మహబూబాబాద్‌లో ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కష్టాలు, కన్నీల్లు తప్ప ప్రజలు ప్రశాంతంగా జీవించలేదన్నారు. 47 ఏండ్లు అధికారంలో ఉండి ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్, ఒక్క చాన్స్ ఇవ్వండని రావడం విడ్డురంగా ఉందన్నారు. 9 ఏండ్లలోనే సీఎం కేసీఆర్ ప్రజల కష్టాలు, కనీళ్లలో పాలు పంచుకుని పరిష్కరించారని తెలిపారు. పంటల పెట్టుబడికి ఆర్థిక సహాయం, 24 గంటల విద్యుత్ సరఫరా, మద్దతు ధర అందించడంతో రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారన్నారు. గత పాలకుల గిరిజనుల అభివృద్ధిని విస్మరిస్తే సీఎం కేసీఆర్ వచ్చిన మాట ప్రకారం తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో దరావత్ శ్రీనివాస్, రాజేశ్, హరిలాలు, రాజుకుమార్, ఇస్లావత్ వీరన్న, బానోత రాములు తో పాటు మరి కొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణ రావు, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు వాంకుడోత్ రవినాయక్, రవీందర్ ఉన్నారు.

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శంకర్‌నాయక్

ఎన్నికల అనంతరం మొహం చాటేస్తారు తస్మాత్ జాగ్రత్త

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు
- బీఆర్ఎస్‌లో వివిధ పార్టీల నాయకుల చేరిక

మరిపెడ, నవంబర్ 26 : డోర్నకల్ శాసనసభ ఎన్నికల్లో గెలుస్తామని ప్రగల్భాలు పలుకుతున్న వివిధ పార్టీల అభ్యర్థులు గెలుపు దేవుడెరుగు ఓడితే స్థానికంగా ఉంటారో లేదో స్పష్టం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ప్రశ్నించారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోట్ రాంచంద్రా నాయక్ ఐదేళ్ల క్రితం ఎన్నికల సమయంలో ఉచిత దవాఖాన నెలకొల్పి ప్రజావైద్యం చేస్తానని చెప్పి ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతులో చిత్తుచిత్తుగా ఓడిన అనంతరం మోహం చాటేశారన్నారు. ఐదేళ్ల అనంతరం తిరిగి అదే మాయమాటాలు చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ఓటమి అనంతరం ప్రజలు ఇచ్చిన ఉచిత వైద్యం హామీ మేరకు ప్రజాక్షేత్రంలో ఉంటారో లేదో స్పష్టం చేయాలన్నారు. డిసెంబర్ 3 ఫలితాల అనంతరం రాంచంద్రూనాయక్‌తో పాటు ఇతరులు కనీసం సొంత పార్టీ కార్యకర్తలకు సైతం మోహం చూపించరన్నారు. నలభై ఏండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను ఏ రాజకీయ శక్తి ఎదుర్కొలేదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికేతరులపై తస్మాత్ జాగ్రత్త అన్నారు.

వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారితో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు

కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి

శంకర్ నాయక్ మద్దతుగా ముస్లిం మహిళల ర్యాలీ

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26 : సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి జరిగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ అన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని పలు వార్డ్‌ల యందు ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు మద్దతుగా ముస్లిం మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ముస్లింల అభివృద్ధి పైన శ్రద్ధ వహించలేదని, సీఎం కేసీఆర్ మసీద్‌లను, ఫాదీఖానాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రతి ముస్లిం కుటుంబంలో వివాహ ఖర్చులకు షాదీముబారక్ పేరుతో ఆర్థిక సాయం చేస్తున్నారని, ముస్లిం కాలనీలు సైతం అభివృద్ధి చెందాయన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ పట్టణ కేంద్రంను అందంగా తీర్చి దిద్దడం జరిగిందని, గతంలో ఉన్న మానుకోటకు ప్రస్తుతం ఉన్న పట్టణంకు ఎంతో తేడా ఉందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పడం జరుగుతుందని, ఈ ఎన్నికలలో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇంత అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం, ఇస్మాయిల్,లతీప్, మథిన్,ఆసిప్, జానీ, ఖాదర్ బాబా, షకీల్, జానీ వార్డ్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ తీస్తున్న ముస్లింలు